
మార్కాపురంలో సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, పక్కన అధికారులు

సమస్యకు పరిష్కారం



ఈమె పేరు ఆరవీటి పోలమ్మ. బేస్తవారిపేట మండలం జేబీకే పురం. ఉమ్మడి కుటుంబం కావడంతో అత్త చంద్రమ్మకు వృద్ధాప్య పింఛన్ అందుతోంది. భర్త అనారోగ్యంతో మూడేళ్ల క్రితం మృతి చెందాడు. హౌస్ హోల్డ్ మ్యాపింగ్‌లో ఒకే కుటుంబంలో ఉండటంతో అత్తకు మాత్రమే పింఛన్ వచ్చే అవకాశం ఉంది. జగనన్న సురక్ష క్యాంపులో హౌస్ హోల్డ్ మ్యాపింగ్‌లో వేర్వేరుగా నమోదు చేశారు. నేడు పింఛన్‌కు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఏర్పడింది. కుల ధ్రువీకరణ, ఇన్‌కం సర్టిఫికెట్లు నేడు జగనన్న సురక్ష క్యాంపులో ఉచితంగా మంజూరు చేశారు. వితంతు పింఛన్ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంది. గతంలో సమస్య పరిష్కారం కోసం పలుమార్లు అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకుండాపోయింది. సీఎం ఇలా ప్రజల వద్దకే పాలనను తీసుకురావడంతో ఇప్పుడు ఆమె సమస్య పరిష్కారమైంది. ఆమెకు కొండంత అండ దొరికింది.

ఇంటికొచ్చి సర్టిఫికెట్ ఇచ్చారు



ఈమె పేరు మేరు గుజెట్టి సరస్వతి. మార్కాపురం పట్టణం లోని అరవిందఘోష్ వీధిలో నివాసముంటున్నాను. ఈమెకు కుల ధ్రువీకరణ పత్రం అవసరమైంది. జగనన్న సురక్షలో భాగంగా క్యాస్ట్ సర్టిఫికెట్ కోసం వలంటీర్ల ద్వారా దరఖాస్తు చేసుకోగా సచివాలయంలో వివరాలు నమోదు చేయించారు. మంజూరైన సిర్టిఫికెట్‌ను వలంటీర్లు ఆమె ఇంటికి వెళ్లి అందజేశారు.

సంతోషంగా ఉంది



ఈమె పేరు బొమ్మాజి విజయకుమారి. స్వగ్రామం తర్లుపాడు మండలంలోని తుమ్మలచెరువు. ఆసరా పథకానికి అర్హురాలైన ఈమె దరఖాస్తు సమర్పించేందుకు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అవసరమయ్యాయి. వలంటీర్ సహకారంతో దరఖాస్తు చేసుకోగానే జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా రెండు సర్టిఫికెట్లను ఉచితంగా, వేగంగా అందజేశారు. గతంలో ఈ సర్టిఫికెట్లు కావాలంటే మండల ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వచ్చేది. ప్రస్తుతం గ్రామంలోనే నేరుగా సర్టిఫికెట్ అందజేయడంతో విజయకుమారి సంతోషం వ్యక్తం చేసింది.

జగనన్న సురక్షతో ఇంటి వద్దకే సర్టిఫికెట్లు

● ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

మార్కాపురం టౌన్: జగనన్న సురక్ష ద్వారా 11 రకాల సర్టిఫికెట్లను ప్రజలు ఉచితంగా పొందవచ్చని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 3వ వార్డు సచివాలయం పరిధిలోని 3, 4, 6, 7, 8, 4వ సచివాలం పరిధిలోని 5, 6 వార్డుల్లో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే కేపీ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన 11 రకాల సర్టిఫికెట్లను వలంటీర్ల ద్వారా ఇంటివద్దే ఉచితంగా పొందచ్చన్నారు. అర్జీదారులకు ప్రత్యేక కాంప్ ఏర్పాటు చేసి ధ్రువీకరణ పత్రాలు ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్‌లు షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, ఏఎంసీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్ కె.కృష్ణ, ఇన్‌చార్జి కమిషనర్ సుబానీ, డీఈఎల్‌ఓ సాయికుమార్, నాయకులు పత్తి రవిచంద్ర, లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో సత్వర సేవలు

పొదిలి రూరల్: జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా అర్హులందరికీ 11 రకాల ధ్రువీకరణ పత్రాలు ఉచితంగా అందిస్తున్నట్లు తహసీల్దార్ అశోక్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పొదిలి మండలంలోని ఆముదాలపల్లి సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రామంలో 154 మందికి ఉచితంగా సర్టిఫికెట్లు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పి.శ్రీకృష్ణ, వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గ వ్యవసాయ సలహా మండలి సభ్యులు కె.సుబ్బారావు, మాదాలవారిపాలెం సొసైటీ అధ్యక్షుడు కొత్తపులి బ్రహ్మారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పేరం సుభాష్ చంద్రబోస్‌రెడ్డి, పొన్నుపాటి శ్రీనివాసరెడ్డి, యేటి ప్రసాద్, అంబవరపు నారాయణరెడ్డి, సచివాలయ సిబ్బంది, గృహసారథులు, వలంటీర్లు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

తర్లుపాడు: మండలంలోని తుమ్మలచెరువు సచివాలయంలో సోమవారం జగనన్న సురక్ష ప్రత్యేక క్యాంప్ నిర్వహించారు. సబ్‌కలెక్టర్ సేథుమాధవన్ మాట్లాడుతూ.. 11 రకాల ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. పలువురు దరఖాస్తుదారులకు సర్టిఫికెట్లు అందచేశారు. కార్యక్రమంలో ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, తహసీల్దార్ అబ్దుల్ హమీద్, సర్పంచ్‌లు వెంకటరెడ్డి, షాజహాన్, పెద్ద మస్తాన్, జేసీఎస్ కన్వీనర్ రామాంజనేయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పుల్లలచెరువు: గ్రామాల్లోని ప్రజల సమస్యలు ఇంటి వాకిటనే పరిష్కరించేందుకు ప్రభుత్వం నూతనం ఏర్పాటు చేసిందే జగనన్న సురక్ష అని ఏఎంసీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ రెంటపల్లి సుబ్బారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పీవీ పల్లి, శతకోడు గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించేందుకు వలంటీర్లు ఇంటింటికి వెళ్లి వారి సమస్యలను గుర్తించి టోకెన్ ఇస్తారని, కార్యక్రమం రోజున వారికి పత్రాలు ఇస్తారని పేర్కొన్నారు. తహసీల్దార్ దాసు, ఎంపీడీవో మరియదాసు, ఈవోఆర్డీ బాలునాయక్, ఎంఎల్‌ఓ వాసు, సచివాలమ మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు, సర్పంచ్ కోటిరెడ్డి, మస్తాన్‌రెడ్డి పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: మండలంలోని నరసాయపాలెం, గంగపాలెం సచివాలయ పరిధిలో సోమవారం ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో అధికారులు 304 సమస్యలు పరిష్కరించారు. నరసాయపాలెంలో 153 సమస్యలు, గంగపాలెంలో 151 సమస్యలకు సంబంధించి లబ్ధిదారులకు ఉచితంగా సర్టిఫికెట్లు అందచేశారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ కె.రవీంద్రరెడ్డి, ఎంపీడీవో వైవీ నాగేశ్వరప్రసాద్, డీటీ విజయభాస్కర్, ఈవోపీఆర్డీ ఈదుల రాజశేఖరరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు రమేష్‌రెడ్డి, ఆంజనేయులు, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, మండల పార్టీ అధ్యక్షుడు కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్‌బాషా, ఏఎంసీ డైరెక్టర్ కందుల సత్యనారాయణ, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాములు నాయక్ పాల్గొన్నారు.

పెద్దారవీడు: ప్రభుత్వం చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం నిరుపేదలకు శ్రీరామరక్షగా నిలుస్తోందని సర్పంచ్ ఎంవీ రమణారెడ్డి అన్నారు. మండలంలో సానికవరం, కంభంపాడు గ్రామ సచివాలయల్లో జగనన్న సురక్ష కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఇంటి వద్దకే సేవలు అందించేలా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చూట్టారని కొనియాడారు. ఎంపీడీఓ ఎం.నాసరురెడ్డి, తహసీల్దార్ ఎంవీ కృష్ణారెడ్డి, సర్పంచ్ బెజవాడ అదాం, డీటీలు సీహెచ్ రాజేష్, శ్రీనివాసులు, వీఆర్వో యోగేశ్వరరెడ్డి, పీఎస్ గోవిందరెడ్డి, ఎంపీటీసీ పోటు కుమారి, మండల సచివాలయ కన్వీనర్ ఏర్వ వెంకటేశ్వరరెడ్డి, సచిలయ కన్వీనర్లు ఒద్దుల లక్ష్మీరెడ్డి, గాలి వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

కురిచేడు: అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు అందించడమే లక్ష్యంగా జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కురిచేడు తహసీల్దార్ జ్వాలా నర్సింహారావు తెలిపారు. మండలంలోని కురిచేడు 2, పొట్లపాడు సచివాలయాలలో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమం గ్రామ సభలు నిర్వహించారు. కురిచేడు 2 సచివాలయంలో పాల్గొన్న తహసీల్దార్ మాట్లాడుతూ ఇప్పటి వరకు సచివాలయాల ద్వారా ఇచ్చిన సర్టిఫికెట్లను జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. వలంటీర్లు వారం రోజులుగా ఇంటింటి సర్వే నిర్వహించి ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లను గుర్తించి వాటిని గ్రామసభల్లో అందించడం జరుగుతోందన్నారు. నెల రోజుల్లోపు స్క్రీనింగ్ చేసి పథకాలు అందని ప్రతిఒక్కరికీ అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కురిచేడు 2లో 235 దరఖాస్తులు రాగా, 210 పరిష్కరించినట్లు తెలిపారు. పొట్లపాడు సచివాలయం పరిధిలో 673 దరఖాస్తులు రాగా 459 పరిష్కరించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనరు మేరువ సుబ్బారెడ్డి, సర్పంచ్ కేసనపల్లి కృష్ణయ్య, ఎంపీటీసీ కానాల శివారెడ్డి, ఆవుల లక్ష్మీవెంకటరెడ్డి, సచివాలయ కన్వీనర్లు కొలూరి నర్సింహ, దాసరి రమేష్, పంచాయతీ కార్యదర్శులు చాంద్‌బీ, కోటేశ్వరరావు, సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.


అర్హులకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు

ముండ్లమూరు మండలంలో...

ముండ్లమూరు: మండలంలోని శంకరాపురం, కెల్లంపల్లి గ్రామాల్లో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. జెడ్పీటీసీ తాతపూడి రత్నకుమార్ పాల్గొని మాట్లాడారు. శంకరాపురంలో 214, కెల్లంపల్లిలో 229 మందికి వివిధ రకాల సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. తహసీల్దార్ నయీంఅహ్మద్, ఎంపీడీవో కె.కుసుమకుమారి, ఈవోఆర్డీ రాజశేఖరరెడ్డి, సర్పంచ్ జమ్ముల గురవయ్య, డీటీ పుల్లారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

తాళ్లూరు మండలంలో...

మండలంలోని మల్కాపురం, శివరామ్‌పురం గ్రామాల్లో సోమవారం జగనన్న సురక్ష గ్రామ సభలు నిర్వహించారు. సర్పంచ్ ఎస్‌కే వలి పాల్గొని మాట్లాడారు. ఎంపీటీసీ ఎం.వెంకటరామిరెడ్డి, ఈఓఆర్డీ కేజీఎస్ రాజు, డీటీ ఇమ్మానుయేలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

దొనకొండ మండలంలో...

దొనకొండ: మండలంలోని పోలేపల్లి, రామాపురం గ్రామాల్లో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి పాల్గొని మాట్లాడారు. పోలేపల్లిలో 117 అర్జీలు, రామాపురంలో 158 అర్జీలు రాగా, పలువురికి వివిధ రకాల సర్టిఫికెట్లు అందజేశారు. తహసీల్దార్ ఎం.సువర్ణ, ఎంపీడీవో వి.వసంతరావునాయక్, జిల్లా యువజన అధ్యక్షుడు గొంగటి శ్రీకాంత్‌రెడ్డి, సర్పంచ్‌లు గొంగటి మహేష్‌రెడ్డి, యద్దనపూడి జాన్‌ప్రకాష్, ఎంపీటీసీ యద్దనపూడి జాన్‌మార్క్, మండల సచివాలయ కన్వీనర్ గుంటు పోలయ్య, ఈవోఆర్డీ ఎస్.డేవిడ్, పంచాయతీ కార్యదర్శి నాగార్జున, వీఆర్‌ఓ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్షతో ప్రజల సమస్యలు సత్వరమే పరిష్కారం అవుతూ ప్రజల వద్దకే పరిపాలన అనే దిశగా కొనసాగుతోందని స్థానిక ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. మండలంలోని కంచిపల్లె, కొమ్మునూరు గ్రామాల్లో సోమవారం నిర్వహించిన జగనన్న సురక్ష సమావేశాలల్లో ఆయన మాట్లాడారు. జగనన్న సురక్ష పథకంలో భాగంగా అధికార యంత్రాంగం మొత్తం ప్రజల వద్దకు చేరుకుంటోందన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకుని తక్షణమే పరిష్కరించేందుకు ప్రయత్నిస్తోందన్నారు. మొత్తం 11 రకాల సర్టిఫికెట్లను జగనన్న సురక్షలో పొందుపరిచారని చెప్పారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఇంటి వద్దకే అధికార యంత్రాంగం చేరుకుని సమస్యలు పరిష్కరించేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వినూత్న పథకాలు ప్రవేశపెడుతున్నారన్నారు. ఎంపీపీ కడప లక్ష్మి, తహసీల్దార్ డి.సీతారామయ్య, ఎంపీడీఓ హేమలత, ఈఓఆర్డీ చెన్నారావు, జెడ్పీటీసీ బుడతా మధుసూదన్‌రావు, వైస్ ఎంపీపీ నోవెల్, వైఎస్సార్ సీపీ నాయకులు సూర్యారంగారెడ్డి, ఓబులరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటి వద్దకే సేవలు



నా పేరు ఎలక దేవమ్మ. మాది సానికవరం. గతంలో ధ్రువీకరణ పత్రాల కోసం నెలల తరబడి మండల కార్యాలయాల చుట్టూ చెప్పులరిగేలా ప్రదక్షిణలు చేయాల్సిన పరిస్థితి. చదువుల కోసం కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అవసరం ఉందని ఇంటికి వచ్చిన వలంటీర్‌కీ చెప్పగా వెంటనే దరఖాస్తు పూర్తి చేయించి స్థానిక సచివాలయంలో అందజేశారు. పైసా ఖర్చు లేకుండా.. కార్యాలయాల చుట్టూ తిరగకుండా కుల, ఆధాయ ధ్రువీకరణ పత్రాలు ఇంటి వద్దకే రావడం చాలా సంతోషంగా ఉంది.


ఆముదాలపల్లిలో సర్టిఫికెట్ అందజేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు


తుమ్మలచెరువులో సర్టిఫికెట్ అందజేస్తున్న సబ్ కలెక్టర్, ఎంపీపీ


మల్కాపురంలో ప్రజలకు పత్రాలు అందజేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు


శంకరాపురంలో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న జెడ్పీటీసీ, ఎంపీడీఓ


పుల్లలచెరువు: పీవీపల్లిలో..


లబ్ధిదారులకు సర్టిఫికెట్‌లు అందజేస్తున్న అధికారులు, నాయకులు


పెద్దారవీడు: సానికవరంలో ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్న సర్పంచ్ ఎంవీ రమణారెడ్డి


దొనకొండ: సర్టిఫికెట్లు అందజేస్తున్న తహసీల్దార్, ఎంపీపీ


కురిచేడు-2 సచివాలయంలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న తహసీల్దార్, నాయకులు

సంక్షిప్తంగా

ఇరువర్గాల ఘర్షణ.. ఇద్దరికి గాయాలు

గిద్దలూరు రూరల్: మండలంలోని దిగువమెట్టలో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగి ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ సంఘటన ఆదివారం అర్ధరాత్రి జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మండ్ల సుబ్బారాయుడు, ఇట్టా శ్రీను అనే ఇద్దరు ఒకరిపై ఒకరు అటవీశాఖ అధికారులకు ఫిర్యాదులు చేసుకునే విషయంలో ఘర్షణ పడ్డారు. పరస్పరం దాడికి దిగి ఒకరినొకరు గాయపరుచుకున్నారు. సమాచారం అందుకున్న ఎస్ఐ మహేష్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని ఘర్షణను అదుపులోకి తీసుకొచ్చారు. క్షతగాత్రులను గిద్దలూరు ఏరియా వైద్యశాలకు తరలించారు.

పుల్లలచెరువు ఎంఈవోగా శామ్యూల్ జాన్

పుల్లలచెరువు: పుల్లలచెరువు ఒకటో ఎంఈవోగా శామ్యూల్ జాన్ సోమవారం విధుల్లో చేరారు. గతంలో వైపాలెంలో హెచ్ఎంగా పనిచేస్తూ ప్రస్తుతం ఇక్కడ ఇన్‌చార్జి ఎంఈవోగా కొనసాగుతున్నారు. ఆదివారం జరిగిన పదోన్నతుల్లో ఎంఈవోగా శామ్యూల్ జాన్‌ను నియమిస్తూ జిల్లా అధికారులు ఉత్తర్వులు ఇవ్వడంతో ఆయన రెగ్యులర్ ఎంఈవోగా విధుల్లో చేరారు. ఉపాధ్యాయులు ఎంఈవోను కలిసి అభినందనలు తెలిపారు.

విద్యార్థులకు రాత పుస్తకాల పంపిణీ

పెద్దారవీడు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ షేక్ బాషా ఆధ్వర్యంలో రాత పుస్తకాలు, పెన్నులు విద్యార్థులకు ఫ్రెండ్స్ ఫర్ యు ఫౌండేషన్ సభ్యులు సోమవారం పంపిణీ చేశారు. ఫౌండేషన్ సభ్యులు పొణ్యం భవాని మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల విద్యార్థుల అభివృద్ధికి తమ సహాయ సాకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని చెప్పారు. ప్రిన్సిపాల్ బాషా మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని మంచి మార్కులు సాధించి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఫౌండేషన్ సభ్యులు కేవీ నారాయణ, బి.కళ్యాణ్‌రెడ్డి, సీహెచ్ సాయిరెడ్డి, ఎం.బాబు, అధ్యాపకులు జి.షాలేమురాజు, సీహెచ్ శ్రీధర్, బి.గాలెయ్య, వెంకటయ్య, సాలెహా పాల్గొన్నారు.

స్పందన స్కూల్లో దంత వైద్య శిబిరం


రాచర్ల: స్థానిక స్పందన ఉన్నత పాఠశాల అవరణలో గిద్దలూరుకు చెందిన బాలాజీ సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల డాక్టర్ చెప్పల్లి యశ్వంత్‌కుమార్‌రెడ్డి అధ్వర్యంలో సోమవారం దంత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 2 గంటల వరకూ పాఠశాలలో చదివే 150 మంది విద్యార్థులకు దంత పరీక్షలు చేసి వారికి కావాల్సిన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. డెంటల్ డాక్టర్ చెప్పల్లి అనూషరెడ్డి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి.స్వరూపరెడ్డి, స్పందన విద్యాసంస్థల డైరెక్టర్ పేర్ల పద్మావతి, కరస్పాండెంట్ పేర్ల సుధీర్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఎం.సత్యం, బి.రేణుక, షేక్ బాషా పాల్గొన్నారు.

రాజంపల్లిలో పశు ప్రదర్శన

దర్శి: పెయ్యదూడల ఉత్పత్తి పథకం (లింగనిర్ధారిత వీర్యం ద్వారా) ద్వారా చూడి అయిన పశు ప్రదర్శన కార్యక్రమాన్ని మండలంలోని రాజంపల్లి గ్రామంలో పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. పశుసంవర్ధకశాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ బేబీరాణి పాల్గొని మాట్లాడుతూ పశు బీమా పథకంలో రాయితీపై ఇస్తున్న గడ్డి విత్తనాలు, పశువుల దానా గురించి వివరించారు. వీటిని పశుపోషకులు ఉపయోగించుకుని ఆర్థికంగా ఎదగాలని కోరారు. పెయ్యదూడల ఉత్పత్తి పథకం ద్వారా చూడి అయిన పశువులకు ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ అధికారి కాలేషా, ఏడీ పురుషోత్తమరాజు, పశువైద్యాధికారి పీ నాగమణి, సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయమూర్తి ప్రత్యేక పూజలు

గిద్దలూరు రూరల్: గిద్దలూరు పట్టణంలోని షిరిడీ సాయిబాబా మందిరంలో స్పెషల్ జుడిషియల్ మేజిస్ట్రేట్ తోట శ్రీనివాసులు షిరిడీ సాయిబాబా వారికి పట్టువస్త్రాలు సమర్పించి బాబా దర్శనం చేసుకున్నారు. సాయిబాబా తీర్థప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం చిన్ని పిల్లల వైద్యుడు జేవీ నారాయణ స్పెషల్ జుడిషియల్ మేజిస్ట్రేట్ తోట శ్రీనివాసులుకు శాలువా కప్పి సన్మానం చేశారు.


న్యాయమూర్తి తోట శ్రీనివాసులుకు సన్మానం..

ఎమ్మెల్యే కేపీని కలిసిన జేసీఎస్ కన్వీనర్లు


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న జేసీఎస్ కన్వీనర్లు

మార్కాపురం: ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డిని సోమవారం ఆయన నివాసంలో పొదిలి జేసీఎస్ కన్వీనర్లు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. పొదిలి టౌన్ జేసీఎస్ కన్వీనర్ గొలమారి చెన్నారెడ్డి, పొదిలి మండల జేసీఎస్ కన్వీనర్ పేరం సుభాష్‌చంద్రబోస్ రెడ్డి, కొనకనమిట్ల మండల జేసీఎస్ కన్వీనర్ సూరవరపు వెంకటరెడ్డి ఎమ్మెల్యేను కలిసి ధన్యవాదాలు తెలిపారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని కన్వీనర్లు పేర్కొన్నారు.

భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు


పూజలు చేస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డి

దర్శి: గురుపౌర్ణమి పండుగను సోమవారం ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక శివనాగసాయిదత్తాశ్రమం, షిర్డీ సాయిబాబా ఆలయం, షిర్డీ సాయిబాబా సేవాశ్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ శివప్రసాద్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.

మార్కాపురం: గురుపౌర్ణమి సందర్భంగా సాయిబాబా మందిరాల్లో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. డీఎస్పీ వీరరాఘవరెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు డైరెక్టర్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వెన్నా హనుమారెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ పూజలు చేశారు.


మార్కాపురంలో పూజల్లో పాల్గొన్న జంకె వెంకటరెడ్డి

ఎమ్మెల్యే మద్దిశెట్టి పూజలు


పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్

దర్శి: స్థానిక శివనాగసాయి దత్తాశ్రమంలో ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్, మద్దిశెట్టి రవీంద్ర సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. దుశ్శాలువాలు పూలమాలలతో ఎమ్మెల్యేను సత్కరించారు.

ఎమ్మెల్యే అన్నా ప్రత్యేక పూజలు


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు

బేస్తవారిపేట: స్థానిక దరగ కొండపై త్రిలోక పుణ్యక్షేత్రంలో సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్యే అన్నా రాంబాబు సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. పంచామృత అభిషేకాలు, అష్టోత్తర శతనామావళి పూజల్లో పాల్గొన్నారు. సాయిబాబా దర్శనం చేసుకుని మొక్కులు తీర్చుకున్నారు. బేస్తవారిపేటలోని దత్తసాయి భరద్వాజ్ పారాయణ మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బాబా సేవలో సబ్ కలెక్టర్


పూజల్లో సబ్ కలెక్టర్ సేతు మాధవన్, ఎంపీపీ

తర్లుపాడు: గురుపౌర్ణమి సందర్భంగా స్థానిక సాయి మందిరంలో ఆలయ చైర్మన్ నాగమల్లికార్జున ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. సబ్ కలెక్టర్ సేథుమాధవన్, ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడి పూజల్లో పాల్గొన్నారు.

అన్ని ప్రాంతాల అభివృద్ధే సీఎం లక్ష్యం

● ఎమ్మెల్యే అన్నా రాంబాబు


శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు

బేస్తవారిపేట: రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతోందని ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. సోమవారం స్థానిక జెడ్పీ బాలుర హైస్కూల్ నుంచి ఒంగోలు–నంద్యాల హైవే వరకు రూ.80 లక్షల సీసీ రోడ్డు, బీసీ కాలనీలో రూ.10 లక్షలు, అచ్చిరెడ్డి కాలనీలో రూ.12 లక్షలు, పార్వతీ నర్సింగ్ హోమ్ పక్క వీధిలో రూ.10 లక్షల సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి పటిష్టంగా జరుగుతోందన్నారు. పరిపాలనలో కనీవినీ ఎరుగని స్థాయిలో సంస్కరణలు తీసుకొచ్చి జగనన్న ప్రజా పాలకుడిగా ఈ దేశానికే ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ ఫలాలు

మండలంలోని జేబీకే పురం, గలిజేరుగుళ్లలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే అన్నా రాంబాబు పాల్గొని లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ ప్రభుత్వంలో అర్హతే ప్రామాణికంగా కుల, మత రాజకీయాలతో సంబంధం లేకుండా సంక్షేమ ఫలాలు నేరుగా అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చినట్లు వివరించారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి పట్టం కట్టి మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ముఖ్యమంత్రిగా అవకాశం ఇస్తే దీనికి రెట్టింపు సంక్షేమాన్ని అందిస్తారని పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి, జెడ్పీటీసీ బీవీ రాజయ్య, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బొల్లా బాలిరెడ్డి, పట్టణ కన్వీనర్ కొండా రఘునాథరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ టీవీఎస్‌పీ శర్మ, మండల ఉపాధ్యక్షులు డి.ఖాజామీయా, గుంటి స్వప్న, సర్పంచ్ తండ్రి బుద్దుల ప్రేమానంద్, వైస్ సర్పంచ్ మట్టా రమేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ రాయితీలతో రైతులకు ఆర్థికాభివృద్ధి

● ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి


రైతులకు పనిముట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి, నాయకులు

పొదిలి రూరల్: ప్రభుత్వం ఇస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకుని రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. సోమవారం పొదిలి మండలంలోని ఏలూరు రైతు భరోసా కేంద్రంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి కృషి సంచాయి యోజన(డబ్ల్యూడీసీ–పీఎంకేఎస్‌వై ద్వారా ఉత్పాదకత పెంపుదలకు రైతులకు వ్యవసాయ పనిముట్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయన్నారు. కరువు నుంచి శాశ్వత పరిష్కారం కోసం నీటి పారుదల వనరుల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని చెప్పారు. ఏలూరు మైక్రో ఇరిగేషన్ వాటర్‌షెడ్ పథకంలో 77 మంది రైతులకు 121 వ్యవసాయ పనిముట్లకు పీఎస్ఐ కాంపొనెంట్ కింద రూ.32,63,700 మంజూరైనట్లు తెలిపారు. కల్టివేటర్, గుంటకలు, బ్యాటరీ స్ప్రేయర్లు, తైవాన్ స్ప్రేయర్లు, టార్పాలిన్ పట్టలు, పీవీసీ పైపులను ఓసీ, బీసీ రైతులకు 80 శాతం సబ్సిడీపై, ఎస్సీ రైతులకు 90 శాతం సబ్సిడీపై అందిస్తున్నట్లు వివరించారు. సర్పంచ్ తాళ్లూరి సింగయ్య, పొదిలి ఏఎంసీ మాజీ చైర్మన్ గుజ్జుల రమణారెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గుజ్జుల సంజీవరెడ్డి, మండల కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు గుజ్జుల గిరిబాబురెడ్డి పాల్గొన్నారు.